PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



చదవండి..... చదివించండి....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571



ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 92, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 23 - మే - 2026 , వెల రూ.5/-


## అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్,స్కిల్డ్, హైస్కిల్డ్‌గా కార్మికుల విభజన



### కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా వేతనాల ఖరారు

★ కార్మికుల కనీస వేతనాల పెంపు.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి

హైదరాబాద్: రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. కార్మికులను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించి వారు పనిచేసే గ్రామీణ/పట్టణ ప్రాంతాల ఆధారంగా వారి వేతనాలను సవరించింది. జూన్ 1 నుంచి ఈ కొత్త వేతనాలు అమ ల్లోకి రానున్నాయి.

మిగతా.. 2లో

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## సీఎంను కోరిన ఎంపీ పురందేశ్వరి

**పుష్కరాలకు లక్షల మంది భక్తులు వస్తారని, ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, విద్యుత్తు, ట్రాఫిక్ నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల పనులు త్వరితగతిన ప్రారంభించాలి**

అమరావతి: గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబును రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి కోరారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని ఆమె కలిశారు. పుష్కరాలకు లక్షల మంది భక్తులు వస్తారని, ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, విద్యుత్తు, ట్రాఫిక్ నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల పనులు త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలనూ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారని పురందేశ్వరి వెల్లడించారు. సీఎంను కలిసిన వారిలో తూర్పుగోదావరి



కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్‌మీనా కూడా ఉన్నారు.

## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల..



- ఏపీలో ఖాళీ అవుతున్న 4 రాజ్యసభ స్థానాలు!
- జూన్, జులై నెలల్లో ముగియనున్న 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం
- జూన్ 18న పోలింగ్.. అదే రోజున ఫలితాలు
- ఏపీలో 4 స్థానాలు కూటమి ఖాతాలోకి వెళ్లడం లాంఛనమే

2లో

# అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

### రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం
- తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం
- ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం



అమరావతి: రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. మిగతా.. 2లో


## పేరెంట్స్ ఐఏఎస్‌లు అయ్యాక పిల్లలకు రిజర్వేషన్ ఎందుకు.. సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



2లో

- ఐఏఎస్ అధికారుల పిల్లలకు రిజర్వేషన్లపై ప్రశ్నలు
- విద్యా, ఆర్థిక ఎదుగుదలతో సామాజిక మార్పు
- రిజర్వేషన్ల నుంచి తరం మారాలని సూచన
- క్రీమీ లేయర్ మినహాయింపులపై కోర్టు విచారణ
- ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నవారికి కోటాపై అసంతృప్తి

## పాస్టర్ అభినయ్ దర్శన్ వెనుక రాజకీయ కుట్ర హోం మంత్రి అనిత



2లో

- కడప జిల్లాకు చెందిన అభినయ్‌కు అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందన్న అనిత

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం ఫార్మా సిటీని మళ్లీ పునరుద్ధరిస్తామని వెల్లడి



2లో

- అమెరికా పర్యటనలో వ్యాఖ్యలు
- 16 వేల ఎకరాల భూసేకరణ పూర్తైందని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన

మిగతా.. 2లో

## దేశం కష్టాల్లో ఉంది.. సీఎంలతో సమావేశం జరపండి

- ప్రధాని మోదీకి కమల్ హాసన్ విజ్ఞప్తి
- ఇరాన్ యుద్ధ ప్రభావంపై సీఎంలతో జాతీయ సదస్సు జరపాలని ప్రధానికి కమల్ విజ్ఞప్తి
- పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రాల వ్యాట్ తగ్గించాలని కీలక సూచన
- ఇంధన పొదుపుపై ప్రధాని మోదీ పిలుపును సమర్థించిన నటుడు
- రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాలే ముఖ్యమని వ్యాఖ్య
- ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా బాధ్యత పంచుకోవాలని పిలుపు

ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల



కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నుంచి సామాన్య ప్రజలను కాపాడేందుకు జాతీయ స్థాయిలో ఒక సమన్వయ యంత్రాంగాన్ని రూపొందించాలని నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ మిగతా.. 2లో

## లోక్ సభ సీట్లపై నారా లోకేష్..వర్సెస్ షర్మిల

### సమాఖ్య స్ఫూర్తిని వదిలి టీడీపీ ఇప్పుడు బీజేపీని సమర్థిస్తోందని విమర్శ

- నియోజకవర్గాల పునర్విభజనపై లోకేష్ గందరగోళం సృష్టిస్తున్నారని షర్మిల విమర్శ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించవద్దని కాంగ్రెస్ వాదన
- సీట్లు పెంచడం కాదు, పార్లమెంటులో సాపేక్ష ప్రాతినిధ్యమే కీలకమని స్పష్టీకరణ



అమరావతి: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. మిగతా.. 2లో

# రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే 600 మెగావాట్ల ప్రాజెక్టు పూర్తి

## మా బ్రాండ్ ఉద్యోగాల కల్పన అయితే, మీ బ్రాండ్ గొడ్డలి

- ★ మా నాన్న ఉత్తరం రాశారు, మా తాత కల కన్నారు అంటే నమ్మేవాళ్లు ఎవరూ లేరు బ్రదర్
- ★ జమ్మలమడుగులో రూ.3 వేల కోట్ల ఎస్ఏఈఎల్ సోలార్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి లోకేష్
- ★ ఇది దార్శనికత, నమ్మకం, వేగానికి ప్రతిరూపమని వ్యాఖ్య
- ★ బ్రాండ్ చంద్రబాబు, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని వెల్లడి




అమరావతి: ఒక ప్రాజెక్టు ప్రారంభమవ్వడమంటే కేవలం రిబ్బన్ కటింగ్ కాదని, అది దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణల కలయిక అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం మండలం మిగతా.. 2లో



## భారాస సభ్యత్వ నమోదుకు ఇన్‌ఛార్జులు

### హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో డిజిటల్ శిక్షణ

హైదరాబాద్: భారాస పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా.. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో పాటు.. ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఐటీ నిపుణులకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో డిజిటల్ శిక్షణ ఇస్తారు. అనంతరం.. వీరు భారాస పార్టీ జిల్లా కార్యాలయాల్లో ఇప్పటికే నియమితులైన పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ఆయా నియోజకవర్గంలో ఉన్న బూత్‌ల సంఖ్యను బట్టి.. బూత్‌కు ఇద్దరికి చొప్పున వారం రోజుల పాటు శిక్షణ ఇస్తారు. ఈ మొత్తం డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన వెంటనే.. సభ్యత్వ నమోదు తేదీని ప్రకటిస్తారు. అదే రోజు పార్టీ అధినేత కేసీఆర్ సహా పార్టీ ముఖ్యులంతా సభ్యత్వ పునరు టద్ధరణ కార్యక్రమంలో పాల్గొంటారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల కమిటీలకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తారు.



2లో

బండి భగీరథ్ అరెస్టు విషయంలో

## రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా

కేటీఆర్ విమర్శలు

- బండి సంజయ్ లొంగుబాటు అంటే, రేవంత్ రెడ్డి అరెస్టు అంటున్నారని ఆగ్రహం
- ఇద్దరు తోడు దొంగలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డికి హైట్ మాత్రమే తక్కువ కాదు బుర్ర కూడా తక్కువ అని ఎద్దేవా

## “జనసేన కుటుంబానికి 25వేలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్”



తాడేపల్లిగూడెం మే 22 (అవినాష్ మారంపూడి నేటి–శుభోదయ):: స్థానిక 17 వార్డ్ జనసైనికుడు కోసూరు అప్పలస్వామి తల్లి కోసూరి లక్ష్మి ఇటీవల అకాలంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పరామర్శించి ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ లో కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ముందు ఉంటానని ఆయన చెప్పారు. అనంతరం 30,000/– రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొవ్వూరు నాగేంద్ర రెడ్డి, బొడ్డు సాయి, వర్తన పల్లి కాశీ, వెజ్జు రత్నకుమారి,సజ్జా సుబ్బు, రౌతు సోమరాజు, చేపల రమేష్,మలపాక చిట్టి, ఈదుపల్లి పాపారావు, 17 వార్డ్ జనసేన పార్టీ నాయకులు కొయ్యాన సత్య,పాల గణేష్, లక్ష్మణ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## “గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి”



తాడేపల్లిగూడెం మే 22 (అవినాష్ మారంపూడి నేటి– శుభోదయ)::: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) “గ్రీవెన్స్ –– ప్రజా సమస్యల పరిష్కార వేదిక” నిర్వహించారు.ఈ గ్రీవెన్స్– ప్రజా సమస్యల వేదిక నియోజకవర్గ ప్రజలు మరియు కార్యకర్తల వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించడం జరిగింది .ప్రతి సమస్యకు తగిన పరిష్కారం కోసం వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 34 మందికి 16,69,898/– రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పట్టణ, పెంటపాడు అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ మరియు బూత్ ఇన్చార్జిలు నాయకులు టైలర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకాశం స్వామి, పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు,ఎస్. కృష్ణమోహన్, పెంటపాడు మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, లింగంపల్లి స్వాతి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ సోషల్ మీడియాకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ

**– యూట్యూబ్ ఛానల్స్ చిన్న పత్రికలు దరఖాస్తు చేసుకోండి**

**– 28వ తారీకు లోపు రిజిస్ట్రేషన్ చేసుకోండి– ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి**


అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న మీడియాలో పనిచేస్తున్న చిన్న పత్రికల ఎడిటర్లు రిపోర్టర్లు యూట్యూబ్ ఛానల్స్ సోషల్ మీడియా మిత్రులకు రెండో విడతలో ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందనివర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకుఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో పంపిణీ చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. అన్ని పత్రికలో పనిచేస్తున్న వారికియూట్యూబ్ ఛానల్స్ చిన్న పత్రికలు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్నటువంటి వారికి ఇవ్వాలని నిర్ణయించామని మచ్చ రామలింగారెడ్డి తెలిపారు. ఒకటవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది.ఈనెల 28 తారీకు సాయంత్రం 5:00 లోపు అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక ప్రధాన కార్యాలయంలో ఆధార్ కార్డు మీడియాలో పనిచేస్తున్న ఐడి కార్డు జిరాక్స్ కాపీలు అందజేసిసప్తగిరి సర్కిల్ అనంతపురం వారి పేర్లు నమోదు చేసుకోవాలని మచ్చా విజ్ఞప్తి చేశారు.కేవలం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆసక్తి గలవారు ఈ అడ్రస్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్సెల్ నెంబర్9849152149,7386958666. షేక్షావలిఆర్గనైజింగ్ సెక్రటరీసెల్ ఫోన్ నెంబర్9985301901. సి వెంకట్ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ అనంతపురం 7386918230. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ.

## డాక్టర్ షేక్ మహబూబ్ వలికి 115వ జాతీయ అవార్డు

**–ఈనెల 30న కర్ణాటక హుబ్లీలో నేషనల్ ప్రిస్టేజ్ అవార్డు ప్రదానం**



మార్కాపురం, మే 22 ( నేటి శుభోదయ ) ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి నేషనల్ ప్రిస్టేజ్ అవార్డు ను ఈ నెల 30వ తేదీన కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నగరంలో అందుకోనున్నారు. షేక్ మహబూబ్ వలి కి ఇది వారి 115వ అవార్డుగతంలో డాక్టర్ మహబూబ్ సామాజిక సేవలకు గాను 114 అవార్డులు, 22 గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు పొందారు.




ప్రస్తుత బాధ్యతలు వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ – ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్ పర్సన్ ఐదు సంస్థలకు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు, సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, కరప్షన్ ఫ్రీ ఇండియా, భారతీయ కిసాన్ యూనియన్ (అమర్ టికేత్), స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్, యోగదనం దానం సాహారా సమితి. రాజకీయ, సామాజిక రంగాల్లో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక సేవకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న డాక్టర్ మహబూబ్ వలిని పలువురు అభినందించారు.

## ఇంధన పొదుపులో ఆదర్శంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**–సైకిల్‌పై క్షేత్రస్థాయి పర్యటన**



గుడివాడ, మే 22 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ఇంధన పొదుపులో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సైకిల్‌పై తిరుగుతూ రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.పట్టణంలోని పలు వార్డుల్లో సైకిల్‌పైనే పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఇంధన వనరులు పరిమితంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలని సూచించారు. చిన్న దూరాలకు వాహనాలు వాడకుండా నడక లేదా సైకిల్ వినియోగిస్తే ఆరోగ్యానికి మంచిదని, పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుందన్నారు. ప్రజాప్రతినిధిగా తాను మొదట ఆచరించి చూపిస్తేనే ప్రజలకు స్ఫూర్తిగా ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన పొదుపుపై విస్తృతంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో తాను సైకిల్ వినియోగాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. యువత సైకిల్ వాడకం అలవాటు చేసుకుంటే పెట్రోల్, డీజిల్ దిగుమతుల భారం తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థకు లాభం చేకూరుతుందన్నారు. కాలుష్య నియంత్రణతో పాటు శారీరక దృఢత్వం కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే సైకిల్‌పై వచ్చి సమస్యలు వినడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రోటోకాల్ లేకుండా నేరుగా ప్రజల్లోకి వస్తున్న ఎమ్మెల్యే తీరు ఆదర్శనీయమని కొనియాడుతున్నారు.



## “రిలయన్స్ మార్ట్ లో తనిఖీలు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు”



తాడేపల్లిగూడెం మే 22 (అవినాష్ మారంపూడి నేటి– శుభోదయ):తాడేపల్లిగూడెం రిలయన్స్ మార్ట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. కాలం చెల్లిన వస్తువులు విక్రయించడంపై వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఒక వినియోగదారునికి కాలం చెల్లిన మ్యాంగో డేటా ప్యాకెట్ కొనడంతో ఈ వ్యవహారం బయటపడింది. ఈ దుకాణంలో ఐదు పర్యాయాలు కాలం చెల్లిన వస్తువులు అమ్మారని వినియోగదారుడు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అధికారకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అధికారులు రిలయన్స్ మార్ట్ తనిఖీలు నిర్వహించి విక్రయిస్తున్న వస్తువులను పరిశీలించారు.ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి సుందర రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు తనిఖీ నిర్వహించగా పురుగు పట్టిన ఉల్లిపాయలు, కుళ్ళిన బంగాళదుంపలు. ఎక్స్పైరీ డేట్ అయిన వస్తువులు అమ్ముతున్నట్లు బయటపడింది. దీనిపై సిబ్బంది పొంతన లేని సమాధానం చెప్పడంతో అధికారులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత కాలం ముగిసిన తర్వాత అమ్మకాలు చేస్తున్న వస్తువులపై అధికారులు కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమపక సిబ్బంది అప్రమత్తతతో నాలుగు ప్రమాదాలు నివారణ




గుడివాడ, మే 22 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తతతో నాలుగు అగ్ని ప్రమాదాలను నియంత్రించడం జరిగిందని గుడివాడ అగ్నిమాపక కేంద్ర అధికారి తెలిపారు. అగ్నిమపక సిబ్బంది శుక్రవారం హనుమాన్ జంక్షన్ పరిధిలోని సేరి నరసన్నపాలెం ప్రాంతంలోని పొలాల్లో గడ్డి కోత అనంతరం మిగిలిన పొల అవశేషాలకు మంటలు అంటుకున్న ఘటనపై తక్షణ చర్యలు చేపట్టామన్నారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, పొలంలో వ్యాపిస్తున్న మంటలను నియంత్రించేందుకు సమర్థవంతంగా చర్యలు తీసుకున్నామన్నారు. మంటలు పక్క పొలాలకు వ్యాపించకుండా శ్రమించి పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, వ్యవసాయ భూములకు మరింత నష్టం జరగకుండా పరిస్థితిని నియంత్రించడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం గుడివాడకు చేరుకున్న వెంటనే పంపుల చెరువు వద్ద ఎలక్ట్రికల్ స్తంభానికి ఉన్న కేబుల్ వైర్లలో మంటలు అంటుకున్న సంఘటనపై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, విద్యుత్ స్తంభం వద్ద కాలిపోయిన కేబుల్ వైర్ల నుండి మంటలు మరింతగా వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటూ నీటి సహాయంతో మంటలను సమర్థవంతంగా అదుపులోకి తీసుకువచ్చారు. పక్కనే ఉన్న చెట్లు, నివాస ప్రాంతాలు మరియు ఇతర విద్యుత్ వ్యవస్థలకు ప్రమాదం జరగకుండా పూర్తిగా నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అదేవిధంగా రాజేంద్రనగర్ ఏడవ లైన్ ప్రాంతంలోని ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగిన సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని తక్షణ స్పందన చర్యలు చేపట్టారు. అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటూ మంటలను సమర్థవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదం కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఆస్తి నష్టం వివరాలు పరిశీలనలో ఉన్నాయని అధికారులు తెలిపారు. గుడివాడ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వేగవంతమైన స్పందనతో పెద్ద ప్రమాదం నివారించబడిందని తెలియజేయబడుతుంది. ఇందిరానగర్ కొత్త కాలనీ (28వ వార్డు) పరిధిలో చెత్తకు మంటలు అంటుకుని సమీప నివాస ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదాన్ని అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి నివారించారు. ఈరోజు మొత్తం నాలుగు వేర్వేరు అగ్ని ప్రమాద ఘటనలు–––పొలాల్లో గడ్డి మంటలు, ఎలక్ట్రికల్ కేబుల్ మంటలు, ట్రాన్స్‌ఫార్మర్ మంటలు మరియు చెత్త మంటలు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సమర్థవంతంగా నియంత్రించి పూర్తిగా ఆర్పివేశారు. వేసవి కాలంలోని అధిక ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వేడి పరిస్థితులను లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది నిరంతరం సేవలందిస్తూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు.గుడివాడ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వేగవంతమైన స్పందనతో పెద్ద ప్రమాదాలు జరగకుండా సమర్థవంతంగా నివారించారని అధికారులు తెలిపారు.



## ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండ

**– 15 మంది లబ్ధిదారులకు రూ.5,99,357 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**– ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు టిడిపి సభ్యత్వంతో ఒక్కొక్కరికి ఐదు లక్షల ప్రమాదం ఆర్థిక పరిహారం అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నియోజవర్గానికి చెందిన 15 మందికి మంజూరైన రూ.5,99,357 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు.పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్...

## కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, తిరుమల, మే 22 ( అజయ్ నారగాని,– నేటి శుభోదయ,) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కుటుంబ సమేతంగా శుక్రవారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరిపై ఆ దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. తనను గెలిపించిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేసే భాగ్యం కలగాలని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన శక్తిని, దీవెనలను ప్రసాదించాలని స్వామివారిని కోరుకున్నారు.అనంతరం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## కోన ఉప్పలపాడులో ‘ఫ్రైడే – డ్రై డే’.. జ్వరాలపై ప్రజలకు అవగాహన



యాడికి మే 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:

జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం కోన ఉప్పలపాడు సచివాలయ పరిధిలోని గ్రామంలో ‘ఫ్రైడే – డ్రై డే’ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు నేతృత్వంలో సిబ్బంది గ్రామంలో పర్యటించి ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఇళ్లలోని నీటి నిల్వలను ఖాళీ చేసి ఎండబెట్టుకోవడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని వివరించారు.ఈ సందర్భంగా గ్రామంలో ముమ్మరంగా ఫీవర్ సర్వే (జ్వరాల సర్వే) నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ జ్వరాలు ప్రబలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. జ్వరాల బారిన పడకుండా ముందస్తుగా పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఆశా కార్యకర్త ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు



## గుడివాడలో కొలిక్కి వచ్చిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి కిరీటం వివాదం

**తాకట్టు నుంచి విడిపించిన కమిటీ. శనివారం కిరీటానికి సంప్రోక్షణ చేసి స్వామివారికి అలంకరిస్తాం –చైర్మన్ మోహనరావు**



గుడివాడ, మే 22 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) గుడివాడ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోటి రూపాయల విలువైన స్వర్ణ కిరీటం మాయం వ్యవహారం చివరకు కొలిక్కి వచ్చింది. తాకట్టు వ్యాపారి నుంచి కిరీటాన్ని దేవస్థాన ట్రస్ట్ సభ్యులు విడిపించారు. శుక్రవారం ఆర్యవైశ్య కళ్యాణమందిర ప్రాంగణంలో మీడియా ముందు కిరీటాన్ని కమిటీ సభ్యులు ప్రదర్శించారు. కళ్యాణమందిర నిర్మాణ నిధుల కోసమే కిరీటం తాకట్టు పెట్టినట్లు కమిటీ చైర్మన్ పోకూరి మోహనరావు ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పు జరిగిందని, భక్తులు మన్నించాలని కోరారు. దాత కుటుంబ సభ్యులతో మాట్లాడి శనివారం కిరీటానికి సంప్రోక్షణ చేసి స్వామివారికి అలంకరిస్తామని వెల్లడించారు. జరిగిన తప్పును ఇక్కడితో వదిలేయాలని భక్తులకు, దాతలకు విజ్ఞప్తి చేశారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# చదువుతోపాటు యువత క్రీడాలపై దృష్టి పెట్టాలి

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-గుడివాడ ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో నూతన షటిల్ కోర్టు ప్రారంభం.

-షటిల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే



గుడివాడ మే 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) చదువుతో పాటుగా నేటి యువతరం క్రీడలపై దృష్టి సారించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే తలంపుతో అన్న నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ స్టేడియంను పరిపూర్ణంగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని శాసనసభ్యులు వెనిగండ్ల రాము తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో నూతనంగా నిర్మించిన షటిల్ కోర్టును ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి షటిల్ ఆడుతూ ఎమ్మెల్యే రాము వారిని ఉత్సాహపరిచారు. నాణ్యమైన కోర్టు నిర్మించిన స్టేడియం కమిటీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు.ఎన్టీఆర్ స్టేడియాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్ది జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్నామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్టేడియం ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శాసనసభ్యులు రాము సూచనల మేరకు త్వరలోనే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి షటిల్ టోర్నమెంటును గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, స్టేడియం జాయింట్ సెక్రటరీ రంగ ప్రసాద్,,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, గోకవరపు సునీల్, యార్లగడ్డ సుధారాణి, రామదేని వేణు,బొంబాయి శ్రీను,సయ్యద్ జబీన్, నిరంజన్, శైలజ, క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.




# ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం

- ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ

లిమిటెడ్ ఖమ్మం బ్రాంచ్ వారి సర్వసభ్య సమావేశంలో వక్తలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం అని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ కస్టమర్ల సమావేశంలో బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం ఖమ్మం కావేరి హోటల్ సమావేశ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు , మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ హాజరయ్యారు.సమావేశం ప్రారంభానికి ముందు సొసైటీ వ్యవస్థాపకులు





స్వర్గీయ వాసిరెడ్డి హనుమంతరావు చిత్రపటానికి పూలదండలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన వ్యాపార ప్రగతి, విజయాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి సభ్యులకు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ సొసైటీ ద్వారా త్వరలో ప్రవేశపెట్టబోయే నూతన పథకాలు, సేవల గురించి సభ్యులకు అవగాహన కల్పించారు.సభ్యులు అడిగిన సందేహాలకు చైర్మన్ ఎండీ వెంటనే సమాధానాలు ఇచ్చి పూర్తి వివరణ అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పురపాలక పెద్దలు, రిలేషన్‌షిప్ మేనేజర్ జి. సాయిబాబు, బ్రాంచ్ మేనేజర్ కె. సైదేశ్వరరావు, సిబ్బంది కె. రాజేష్, టి. వరప్రసాద్, రామ్ గోపాల్, ఎం. మహేష్, ఎం. లక్ష్మణరావు, పి. దయామణి, జి. మేరీ శ్రీ పాల్గొన్నారు.


# ' ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన భవనాలు, సిసి రోడ్లు, డ్రైన్ల వంటి పనులు అలసత్వం లేకుండా వెంటనే పూర్తి చేయకుంటే సహించేది లేదు..'

- కోరుకొండలో పంచాయతీ రాజ్ శాఖ అధికారుల

అత్యవసర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే 'బత్తుల ' ఆదేశాలు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);:ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన భవనాలు, సిసి రోడ్లు, డ్రైన్ల వంటి పనులు అలసత్వం లేకుండా వెంటనే పూర్తి చేయకుంటే సహించేది లేదని..' రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హెచ్చరించారు.శుక్రవారం కోరుకొండ ఎం పి డి ఓ కార్యాలయం లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ ఎన్. ఆర్.జి.ఎస్. రోడ్లు పనులు వేగం గా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజానగరం నియోజకవర్గానికి ఈ పథకం క్రింద మంజూరు అయిన రూ.10 కోట్లతో చేపట్టిన పనులు చేపట్టడంలో ఎలాంటి అలసత్వం చూపోద్దని , కొత్త పథకం వీబీ-జీ రామ్ జీ త్వరలో అమలు కానునందున, ప్రస్తుత పనులు వంద శాతం పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.పెండింగ్ లో వివిధ భవన నిర్మాణాలు ఉన్నాయని అందులో ఎం.పి. లెండ్స్ క్రింద మంజూరు అయిన లైబ్రరి భవనాలు కూడా ఉన్నాయని అన్నారు. ఈ పనులలో 11 కమ్యూనిటీ హాల్స్, 3 హెల్త్ క్లినిక్స్,, ఒక మల్టిపర్పస్ బిల్డింగ్, ఒక గ్రామ పంచాయతీ భవనం ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో గల అన్ని గ్రామాల్లో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్లు, డ్రైనేజీలు మరియు పుంత రోడ్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ లు, ఏఈ లు మరియు జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండ

- 15 మంది లబ్ధిదారులకు రూ.5,99,357 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.- ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు టిడిపి సభ్యత్వంతో ఒక్కొక్కరికి ఐదు లక్షల ప్రమాదం ఆర్థిక పరిహారం అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నియోజవర్గానికి చెందిన 15 మందికి మంజూరైన రూ.5,99,357 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు.పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి నియోజకవర్గానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5,99,357 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు గంగాధర్ నాయుడు, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## -రూ.100 ల టీడీపీ సభ్యత్వంతో రూ.5లక్షల ప్రమాద బీమా మంజూరు

రెండు కుటుంబాలకు రూ.10 లక్షల రూపాయల టీడీపీ ప్రమాద బీమాను మంజూరు చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ ప్రమాద బీమా మంజూరు చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. పుట్టపర్తి నియోజక వర్గానికి చెందిన ఇద్దరు టిడిపి కార్యకర్తలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో టిడిపి సభ్యత్వం తీసుకున్నందుకు తెలుగుదేశం పార్టీ నుంచి ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల చొప్పున ప్రమాద బీమా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆమడ గూరు మండలానికి చెందిన ఉప్పితొల్ల రాజేశ్వరి తల్లి రమణమ్మ కుమార్తె రాజేశ్వరికి టిడిపి సభ్యత్వంతో ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా మంజూరు చేశారు. అదేవిధంగా ఓడి చెరువు మండలం మల్లాపల్లికి చెందిన మోపూరి భాస్కర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని కుమార్తె శోభారాణికి 5 లక్షల టిడిపి ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కుటుంబ సభ్యుడిగా కొనసాగుతూ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు సూచన మేరకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు రూ.100 ల సభ్యత్వం తీసుకున్నందుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తులకు ఒకొక్కరికి రూ.5 లక్షల టిడిపి ప్రమాద బీమాను మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు రాజేశ్వరి శోభారాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బాపట్లలో ముమ్మరంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

-- స్వయంగా రోడ్లు ఊడ్చిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు!




బాపట్ల నేటి శుభోదయమే 22 :పరిశుభ్రమైన బాపట్లే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో నూతనంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం బాపట్ల పట్టణంలో ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయం సమీపంలో స్థానిక శాసనసభ్యులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు స్వయంగా పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి, మున్సిపాలిటీ ట్రాక్టర్‌లోకి ఎత్తారు. ప్రజాప్రతినిధి అయి ఉండి కూడా స్వయంగా ఆయనే రంగంలోకి దిగి పారిశుధ్య పనులు చేయడంతో స్థానికులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్లు, ఫుట్‌పాత్‌ల విస్తరణ, పారిశుధ్యం విషయంలో చట్టం ఎవరికైనా ఒక్కటేనని ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా నిరూపించారు. ఫుట్‌పాత్‌లపై నడిచే కాలినడక ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఫుట్‌పాత్ స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలను ఎమ్మెల్యే గారు దగ్గరుండి మరీ తొలగింపజేశారు. రోడ్డు మార్జిన్ దాటి, రోడ్డుపైకి వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న తోపుడు బండ్ల వ్యాపారులను వెనక్కి జరిపించారు. అలాగే, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపార పనిముట్లను రోడ్డుపైనే ఉంచిన షాపుల యజమానుల సామాగ్రిని మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్లలో మున్సిపల్ ఆఫీస్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి పిలుపు:"బాపట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడం మన అందరి బాధ్యత. రోడ్లు, ఫుట్‌పాత్‌లు ప్రజలు నడవడానికే కానీ ఆక్రమించుకోవడానికి కాదు. వ్యాపారస్తులు రోడ్డు మార్జిన్ లోపలే తమ వ్యాపారాలు చేసుకోవాలి. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. ప్రతి ఒక్కరూ 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి సహకరించి బాపట్లను స్వచ్ఛ పట్టణంగా మార్చాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 'వేసవి తీవ్రతను ఎదుర్కొనేందుకు రాజమహేంద్రవరం నగరంలో 39 చలివేంద్రాలు ఏర్పాటు

- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); మండుతున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజల, ప్రయాణికుల దాహార్తి నివారణకు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని 39 ప్రాంతాల్లో ప్రత్యేకంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు చల్లని, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ఈ సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. పుష్కర్ ఘాట్, కంబాల చెరువు జంక్షన్, కోటిపల్లి బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు, లాలాచెరువు, మోరంపూడి జంక్షన్, శ్యామల నగర్, సీతంపేట, గోకవరం బస్టాండ్, ఆవ రోడ్ తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా చల్లని తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. 'నీరు జీవానికి ఆధారం... శుద్ధమైన నీరు ఆరోగ్యానికి బలం' అనే సందేశంతో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.వేసవి కాలంలో హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, రాగి జావా, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తరచుగా తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు వీలైనంత వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లైట్ కలర్, పలుచని పత్తి దుస్తులు ధరించడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, డీహైడ్రేషన్, అధిక శారీరక శ్రమ, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.హీట్ స్ట్రోక్ లక్షణాలైన అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, తల తిరగడం, అధిక చెమటలు లేదా పొడి చర్మం, వాంతులు, బలహీనత వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 104 కు కాల్ చేయాలని సూచించారు. "నీరు తాగండి... ఆరోగ్యంగా ఉండండి... జీవితాన్ని రక్షించండి", "ఎండలను జయిద్దాం -- ఆరోగ్యాన్ని కాపాడుకుందాం", "హీట్ స్ట్రోక్ నివారణే ఉత్తమ రక్షణ" అనే సందేశాలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజల కోసం... ప్రజల సేవలో భాగంగా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ చేపట్టిన ఈ చలివేంద్రాల ఏర్పాట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల కోలాహలం



విజయవాడ, మే 22 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై వేసవి సెలవులతో పాటు శుక్రవారం కావడంతో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఇన్-చార్జ్ ఈఓ రంగారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బొర్రా రాధాకృష్ణ, ఈఓ క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తుల రద్దీ అసాధారణంగా పెరగడంతో, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించే ఉద్దేశంతో ఉదయం 10 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. దీనివల్ల క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు అమ్మవారి దర్శనం వేగంగా లభించింది. ఎండ వేడి నుండి భక్తులను రక్షించేందుకు క్యూలైన్లలో చల్లని మజ్జిగ, శుద్ధి చేసిన తాగునీటిని నిరంతరాయంగా పంపిణీ చేశారు. ఎక్కడా నీటి కొరత లేకుండా దేవస్థాన సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నప్రసాద వితరణ, పులిహోర ప్రసాదాల పంపిణీ కొనసాగింది. ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డ్) సభ్యులు కూడా సామాన్య భక్తుల సేవలో నిమగ్నమయ్యారు. స్వయంగా భక్తులకు నీరు, మజ్జిగ అందిస్తూ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం



విజయవాడ, మే 22 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శుద్ధ షష్ఠి తిథిని పురస్కరించుకుని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. కొండపైన గల మహామండపం 7వ అంతస్తులోని కళావేదికపై ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఈ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని తరించారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ ఉత్సవం అనంతరం పాల్గొన్న భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి నెలా శుద్ధ షష్ఠి నాడు జరిగే ఈ కళ్యాణంలో పాల్గొనడం వల్ల భక్తుల ఆటంకాలు తొలగి, సర్వ శుభాలు కలుగుతాయని తెలిపారు.

# ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం, ఔట్ ఫాల్ డ్రైన్స్ వద్ద రీలింగ్స్ త్వరగా పూర్తి చేయండి

వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర





విజయవాడ, మే 22 (నేటి శుభోదయ):- ప్రజల భద్రత ప్రధాన లక్ష్యంమని కావున ఔట్ ఫాల్ డ్రైన్స్ వద్ద రీలింగ్స్ త్వరగా పూర్తి చేయాలని, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్, వేముల శ్యామల దేవి రోడ్డు, భగత్ సింగ్ నగర్ రోడ్డు, వాంబే కాలనీ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు.అజిత్ సింగ్ నగర్ వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రైన్ కు రైలింగ్స్ వేసి, బ్యారిగేటింగ్ సరిగ్గా చేయించాలని, నగరంలో ఇప్పటికే ప్రతి ఔట్ ఫాల్ డ్రైన్ వద్ద రైలింగ్ పనులు మొదలు చేసినప్పటికీ, మిగిలినవి కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రజల భద్రత ప్రధాన లక్ష్యంగా అధికారులు ముందుగా ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జే ఎన్ ఎన్ యు ఆర్ ఏం వద్ద పారిశుధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో ఉండాలని, ప్రతి రోజు సైడ్ కాలువలు తీయాలని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, క్రమ తప్పకుండా యాంటీ మలేరియాల్ యాక్టివిటీస్ జరగాలని శాఖాధిపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. తదుపరి సింగ్ నగర్లో గల అన్న క్యాంటీన్ పరిశీలించి నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు పరిశీలిస్తూ ఎటువంటి మరమతులున్న వెంటనే పూర్తి చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల కూలర్లు, పరదాలు నీటి సరఫరా ఎప్పటికప్పుడు సరిగా ఉన్నాయా లేదా అని చూసుకుంటూ ఉండాలని అన్నారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే



విజయవాడ, మే 22 (నేటి శుభోదయ):- దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహనతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పాయకపురం పరిసర ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు వివిఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల లక్ష్యంగా వైసీపీ శ్రేణులకు దిశానిర్దేశం



చిత్తూరు, మే 5,(నేటి శుభోదయ) :అన్నమయ్య జిల్లా సదుం మండలం ఎర్రతివారిపల్లెలో శుక్రవారం పుంగనూరు నియోజకవర్గ వైసీపీ బూత్ స్థాయి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను జాగ్రత్తగా గమనించాలని సూచించారు. ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ పనితీరుపై అవగాహన కల్పించాలని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజల్లో వైసీపీకి మద్దతు మరింత పెరుగుతోందని, ఎలాంటి ఎన్నిక వచ్చినా పార్టీ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సమస్యలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఓటరు జాబితా సవరణ విధానంపై నాయకులు కార్యకర్తలకు వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చాలని సంకల్పంతో ఎర్రబాలెంలో ది లారీ ఓనర్స్ అసోసియేషన్, బల్లెం సురేష్ సహకారంతో మజ్జిగ పంపిణీ

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదగా ప్రారంభోత్సవం



మంగళగిరి మే 22 (నేటి శుభోదయ)మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ యర్రబాలెం రామాలయం వద్ద శుక్రవారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బల్లెం సురేష్ సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య ముఖ్యఅతిథిగా పాల్గొని బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వేసవి ఎండల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఇచ్చిన నినాదం నేపథ్యం లో లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకుల జయసత్య అన్నారు. వేసవికాలం పూర్తి అయ్యేవరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు బల్లెం సురేష్, బాపనయ్య, ముసలయ్య తెలియజేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నేతలకు, స్థానిక గ్రామ పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, పార్టీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గడ దాసు రంగారావు, కర్నాటి సత్యనారాయణ, నాయుడు శ్రీనివాసరావు, మిరియాల సత్య నారాయణ, జనసేన నాయకులు ఆకుల మస్తాన్ రావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను:ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం మే 22 (అవినాష్ మారంపూడి నేటి- శు భోదయ)::: ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరుపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఉద్యోగుల పనితీరుపై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఈ 15 రోజుల్లో ఉద్యోగుల పనితీరు పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల తీరు మారకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు సకాలంలో అందించవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందని అన్నారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గత సమావేశంలో చర్చించిన ప్రజాసమస్య ల పరిష్కారంలో ఎలాంటి ప్రగతి లేకుండా ఉద్యోగులు నిర్లిప్తంగా ఉండటం సరికాదని అన్నారు. తదుపరి సమీక్ష సమావేశానికి పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించి రావాలని అన్నారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులతో సమన్వయం చేసుకుని,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారి జీవీకే మల్లికార్జునరావు, ఎమ్మార్వోలు రాజరాజేశ్వరి, సునీల్ కుమార్, ఎండిఓలు చంద్రశేఖర్, రాంప్రసాద్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పుల్లా బాబి, అడపా ప్రసాద్, ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, చాపల రమేష్, పసల కొండ, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లను అందచేస్తాం

### పూర్తి స్థాయి హక్కులతో ఇంటి పట్టాలను అందిస్తాం: ఎమ్మెల్యే గద్ధె, గద్దె అనురాధ



విజయవాడ, మే 22 (నేటి శుభోదయ):- నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి టిడ్కో ఇళ్ళను త్వరలోనే అందచేస్తామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ప్రతి స్కీమ్‌లో స్కామ్ ఉందని గద్దె అనురాధ అన్నారు. పటమట అశోక్ నగర్‌లోని తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ పాల్గొని ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించి, వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఎమ్మెల్యే గద్దె ఆదేశించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు వచ్చి వారి సమస్యలను తెలియజేస్తున్నారని, ఆ సమస్యలను అధికారులకు చెప్పి పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్‌లో ఎక్కువగా ఇంటి స్థలం లేదా ఇంటి పట్టాలను మంజూరు చేయాలని, ఫించన్లు ఇవ్వాలని కోరుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో ఇళ్ళ మంజూరు అనేది కేవలం కాగితాలపైనే చేశారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామని అన్నారు. టిడ్కో ఇళ్ళను త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్మించిన టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల నుంచి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కాగితాలపై సంతకాలు తీసుకుని ఒకొక్క ఇంటిపై రూ.3 లక్షల రుణాన్ని బ్యాంకుల నుంచి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్నారని చెప్పారు. ఆ నిధులను ఎటు ఖర్చు చేశారో కూడా తెలియని పరిస్థితి అని, ప్రస్తుతం బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు నోటీసులు వస్తున్నాయన్నారు. టిడ్కో ఇళ్ళను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారని,ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో 2250 మంది టిడ్కో లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్ళు అందచేస్తామని చెప్పారు. పూర్తి స్థాయి హక్కులతో ఇంటి పట్టాలను స్థల యజమానులకు ఇస్తామన్నారు. నియోజకవర్గంలోని పురావస్తుశాఖకు చెందిన స్థలంలో ఉంటున్న ఇళ్ళ యజమానులకు వారి పేరుతో ఇంటి పట్టాల మంజూరు చేయడానికి తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తమ ప్రభుత్వం అందచేస్తున్న ఇంటి పట్టాలతో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడమే కాకుండా క్రయ విక్రయాలు కూడా నిర్వహించుకోవచ్చునని తెలిపారు.

నియోజకవర్గ పరిధిలోని నల్ల చెరువు, కుమ్మరి చెరువులుగా పేరుపొందిన స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి కూడా పూర్తి స్థాయి హక్కులతో ఇంటి పట్టాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగుతుందన్నారు. తమ కూటమి ప్రభుత్వంలో జవాబుదారితనం ఎంత అనేది ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం వల్ల ప్రజలకు తెలుస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్ళకుండా జవాబుదారితనం లేకుండా వ్యవహరిస్తున్నారని చెప్పారు. కాని టీడీపీకి చెందిన ప్రతి ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు జవాబుదారితనంగా ఉంటున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ప్రతి స్కీమ్‌లో స్కామ్ ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాల్సిందిగా అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, అన్ని డివిజన్ల ఇంచార్జ్ లు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భానుడి భగభగ.. ప్రజలు అప్రమత్తం

### వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోండి - వైద్యాధికారి ఎల్లయ్య



డాక్టర్ ఎల్లయ్య
వైద్యాధికారి
ఎల్లంకివారిపల్లి పి హెచ్ సి

పులిచెర్ల, మే 22,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలంలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లంకివారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎల్లయ్య సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రజలు తగినంత తాగునీరు తీసుకోవడంతో పాటు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని డాక్టర్ ఎల్లయ్య సూచించారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా హైదరాబాద్ 'రాధా కృష్ణ అకాడమీ' వారి కూచిపూడి నృత్య ప్రదర్శన




విజయవాడ, మే 22 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై శుక్రవారం సాయంత్రం జరిగిన 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. హైదరాబాద్‌కు చెందిన 'రాధా కృష్ణ అకాడమీ' వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య కళాకారుడు టి. విజయ్ రామరాజు బృందం ప్రదర్శించిన సంప్రదాయ కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. సాయంత్రం 6:30 గంటల నుండి ప్రారంభమైన ఈ నాట్య నీరాజనంలో కళాకారులు తమ అభినయంతో, ముద్రలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా అమ్మవారి వైభవాన్ని చాటే 'నవదుర్గ' 'అయిగిరి నందిని' ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీటితో పాటు 'అలోకయే శ్రీబాలకృష్ణం' 'చంద్రచూడ' 'అర్ధనారీశ్వరం' వంటి భక్తిరస నృత్య రూపకాలతో ఇంద్రకీలాద్రి క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. ఈ ప్రదర్శనను భక్తులు ఎంతో ఆసక్తితో, తన్మయత్వంతో వీక్షించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఆలయ అధికారులు కళాకారులను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దర్శనార్థం ఇంద్రకీలాద్రికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సాంస్కృతిక వైభవాన్ని వీక్షించి, ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.

## మంటల ముప్పుతో కల్లూరులో కలకలం



పులిచెర్ల, మే 22,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుని భారీ ఆస్తి నష్టం సంభవించింది. గ్రామంలోని పులిచెర్ల రోడ్డుపై పరుపుల వ్యాపారం నిర్వహిస్తున్న నూర్ భాషా ఇంటి వద్ద అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు యత్నించారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో పీలేరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది అగ్నిమాపక వాహనంతో చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో నూర్ భాషాకు గణనీయమైన నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ఘటన స్థలంలో గ్యాస్ సిలిండర్లు ఉన్నప్పటికీ అవి పేలకుండా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అగ్నిప్రమాద ఘటనతో గ్రామంలో కొంతసేపు భయాందోళన వాతావరణం నెలకొంది.

## వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాజానగరం ఎమ్మెల్యే 'బత్తుల'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వ్యవసాయ అధికారులు మరియు హార్టికల్చర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు అలాగే



ఎరువులు పురుగు మందులు కొరత లేకుండా చూడాలని, నాణ్యమైన విత్తనాలు అందించాలని ఆదేశించారు. పశువులకు ఆహారం పశు గ్రాస విత్తనాలు కొరత లేకుండా చూడాలని, అదేవిదంగా వాటిని ఉపయోగించేలా ప్రోత్సహించాలని సూచించారు.రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేసే వ్యవసాయ పనిముట్లు విషయంలో ప్రచారం,అవగాహన కల్పించాలని సూచించారు. వాణిజ్య పంటల సాగునకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలు రైతులకు తెలియజేయాలని అన్నారు. సహజ వ్యవసాయం ప్రోత్సహించాలని ప్రభుత్వం చూస్తోందని , అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం అధికారి బి అశోక్ కుమార్, వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు మరియు జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## పిల్లలకు మనమిచ్చే పెద్ద ఆస్తి విద్య మాత్రమే:ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు



పనిచేస్తున్నారని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఎంతో అంకితభావంతో శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అలాంటి పాఠశాలల్లో చదువుకోవడం గొప్ప అదృష్టమన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినులకు రాయదుర్గంలోని జయంతి రుద్రయ్య శెట్టి కళ్యాణ మండపంలో శుక్రవారం ఆయన ప్రతిభ పురస్కారాలను అందజేశారు.పదవ తరగతిలో 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన 75మంది విద్యార్థిని విద్యార్థులతో పాటు,స్కూల్ టాపర్,100% ఫలితాలు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 100% విద్యార్థులు పాసైన సబ్జెక్టు ఉపాధ్యాయులకు మెమెంటోలు,ప్రశంస పత్రాలతో సన్మానించారు.పాఠశాల దశలోనే నవ సమాజ నిర్మాణానికి పునాది పడుతుందన్నారు.విలువలు, క్రమశిక్షణ అన్నీ ఈ దశలోనే అలవడతాయన్నారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి సుమారు రూ.90 వేల వరకు ఖర్చు చేస్తోందన్నారు.ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాయదుర్గం నియోజకవర్గ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలన్నారు.

## అమెరికా- ఇరాన్‌ల మధ్య కుదరనున్న ఒపపందం

### - సౌదీ అరేబియా మీడియా వెల్లడి



టెహ్రాన్ : గత కొన్ని నెలలుగా అమెరికా- ఇరాన్ యుద్ధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇంధన సంక్షోభం ఏర్పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలయింది. ప్రపంచానికి ఉపశమనం కలిగించేలా.. అమెరికా -- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని.. బహుశా దీనికి సంబంధించి కొన్ని గంటల్లోనే ప్రకటన వెలువడే అవకాశం ఉందని సౌదీ అరేబియా ప్రభుత్వ నేతృత్వంలోని న్యూస్ ఛానెల్ అల్ అరేబియా శుక్రవారం నివేదించింది. అమెరికా -- ఇరాన్ కుదుర్చుకున్న ముసాయిదా ఒప్పందంలో భూ, సముద్ర, వాయు రంగాలలో తక్షణమే బేషరతు కాల్పుల విరమణకు సంబంధించి అంశాలు ఉండనున్నాయని అల్ అరబియా పేర్కొంది. అలాగే ఈ ఒప్పందంలో, సైనిక కార్యకలాపాలకు, మీడియా వైరుధ్యాలకు ముగింపు పలకడంతో పాటు, సైనిక, పౌర, ఆర్థిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోకూడదని ఇరుపక్షాలు పరస్పరం కట్టుబడి ఉండాలనే నిబంధన కూడా ఉన్నట్లు సమాచారం. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత పట్ల గౌరవం, ఇరు దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని కూడా ఈ ఒప్పందంలో పొందుపరిచినట్లు సమాచారం. అలాగే అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి, ఒమన్ గల్ఫ్‌లలో నౌకాయాన స్వేచ్ఛకు కూడా హామీ ఇస్తుంది. ఈ ఒప్పందం అమలును పర్యవేక్షించడానికి, ఇరు పక్షాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి ఒక ఉమ్మడి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఈ ముసాయిదా ప్రతిపాదించింది. ఒప్పందం అమల్లోకి వచ్చిన ఏడు రోజుల్లోగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చలు ప్రారంభమవుతాయని కూడా అందులో పేర్కొన్నట్లు అల్ అరబియా నివేదించింది. ఇరాన్‌పై ఇప్పటివరకు అమెరికా పెట్టిన ఆంక్షల్ని కూడా ఎత్తివేయనుంది. ఈ ముసాయిదా అంతర్జాతీయ చట్టానికి, ఐక్యరాజ్యసమితి పేర్కొన్నట్లు శాంతి, భద్రత, మానవ హక్కులకు కట్టుబడి ఉండటాన్ని పునరుద్ఘాటిస్తున్నట్లు సమాచారం. వాషింగ్టన్, టెహ్రాన్‌లు అధికారికంగా ప్రకటించిన వెంటనే ఈ ఒప్పందం అమల్లోకి రానుందని అల్ అరేబియా న్యూస్ ఛానల్ పేర్కొంది.

## ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో భారత్ లోనే 50



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల జాబితాలో 50 నగరాలు భారత్ లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు ఈ 50 నగరాల్లో ఉష్ణోగ్రత 43 డిగ్రీలుగా నమోదైనట్లు వాయు నాణ్యత, వాతావరణ సూచిక (ఎక్యూఐ) తెలిపింది. దేశంలోని ఉత్తర, మధ్య మరియు తూర్పు ప్రాంతాలలో తీవ్రమైన వడగాలులు విజృంభించడంతో.. మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటిపోయినట్లు నివేదిక తెలిపింది. ఒడిశాలోని బలాంగిర్ 45డిగ్రీల ఉష్ణోగ్రతతో అత్యంత వేడి ప్రాంతంగా నిలిచింది. ఆ తర్వాత 44డిగ్రీల ఉష్ణోగ్రతతో చంద్రాపూర్, ప్రయాగ్‌రాజ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్‌లలోని పలు నగరాలు నిలిచాయి. అయితే ఈ జాబితాలో సగానికి పైగా నగరాలు ఉత్తరప్రదేశ్ లోనే ఉండటం గమనార్హం. వారణాసి, బందా, బరేలీ, అయోధ్యల్లో మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 42డిగ్రీల నుండి 43 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఎపి, తెలంగాణల్లో భీమవరం, ఆదిలాబాద్, జగిత్యాలలు ఈ జాబితాలో నిలిచాయి. వాయువ్య, మధ్య భారతదేశ వ్యాప్తంగా వారంరోజుల పాటు తీవ్రమైన వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో పలు రాష్ట్రాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది.

## డబ్ల్యు ఎఫ్ ఐపై మండిపడిన ఢిల్లీ హైకోర్టు




న్యూఢిల్లీ : దేశీయ పోటీల్లో పాల్గొనడానికి రెజ్లర్ వినేష్ ఫోగట్ ను అనర్హురాలిగా ప్రకటించిన నిర్ణయంపై ఢిల్లీ హైకోర్టు శుక్రవారం మండిపడింది. ఈ నిర్ణయంపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యు ఎఫ్ ఐ)ని తీవ్రంగా మందలించింది. రానున్న ఆసియా క్రీడల ఎంపిక ట్రయల్స్‌లో ఫోగాట్ పాల్గొనడాన్ని ఖరారు చేయడానికి, అలాగే ఆమె ఫిట్‌నెస్‌ను మూల్యాంకనం చేసేందుకు తక్షణమే ఒక నిపుణుల కమిటీని నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దేశంలో మాతృత్వాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటారని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రసూతి సెలవుల అనంతరం వినేష్ ఫోగట్ తిరిగి క్రీడల్లోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ.. గత ఎంపిక ప్రమాణాలను పక్కనబెట్టి డబ్ల్యు ఎఫ్ ఐ వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టింది. విరోధమేదైనా లేదా వివాదమేదైనా కావచ్చు.. కానీ రెజ్లింగ్ ప్రయోజనాలను ఎందుకు దెబ్బతీయాలని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పారిస్ ఒలింపిక్స్ లో బరువు పరిమితిని పాటించకపోవడం, డోపింగ్ నిరోధక సమస్యలు, ఒలింపిక్ క్వాలిఫైర్ ట్రయల్స్ సమయంలో రెండు విభాగాల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ మే 9న డబ్ల్యు ఎఫ్ ఐ ఫోగట్ కి షోకాజ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2024 పారిస్ ఒలింపిక్స్ నుండి అనర్హురాలిగా ప్రకటించబడిన తర్వాత ఆమె క్రీడలకు విరామం ప్రకటించారు. గతేడాది జులైలో బిడ్డకు జన్మనిచ్చిన ఫోగట్, 2025 డిసెంబర్ 12న తన పదవీ విరమణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. అనంతరం గోండాలో జరిగిన నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌కు ఆమె హాజరయ్యారు. అయితే ఆమె పోటీల్లో పాల్గొనేందుకు డబ్ల్యు ఎఫ్ ఐ అనుమతి నిరాకరించింది. డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం పదవీ విరమణ నుండి తిరిగి వచ్చే క్రీడాకారులు పాటించాల్సిన ఆరు నెలల నోటీసు వ్యవధిని ఆమె పూర్తి చేయలేదని, దీంతో ఆమెను పోటీలకు అనుమతించలేమని డబ్ల్యు ఎఫ్ ఐ పేర్కొంది. డబ్ల్యుఎఫ్ ఐ ఆదేశాలను సవాలు చేస్తూ వినేష్ ఫోగట్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

## ఉమర్ ఖలీద్ కు మధ్యంతర బెయిల్




న్యూఢిల్లీ : జె ఎన్ యు నేత ఉమర్ ఖలీద్ కు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం మూడు రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ ప్రతిభా ఎం. సింగ్, జస్టిస్ మధు జైన్ లతో కూడిన ధర్మాసనం ఆయనకు మూడు రోజుల బెయిల్ జారీ చేసింది. తన మామగారి 40 రోజుల కార్యక్రమం (చెహ్లూమ్) హాజరయ్యేందుకు, తన తల్లి శస్త్రచికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ కోరుతూ ట్రయల్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఖలీద్ బెయిల్ పిటిషన్ను తిరస్కరిస్తూ మే19న ట్రయల్ కోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఉమర్ ఖలీద్ ఢిల్లీ హైకోర్టుకు వెళ్లారు. 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో అదుపులోకి తీసుకున్న ఖలీద్ పై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసింది.

# కొత్తరూపు సంతరించుకుంటున్న గాజా టెక్ రంగం

### పాశ్చాత్య భంగం కారణంగా ముందే ముంచుకురానున్న వర్షాలు

### కశ్మీర్, ఉత్తరాఖండ్, రాజస్తాన్, హరియాణా, పంజాబ్, యూపీల్లో అకాల వర్షాల అవకాశం



దేశవ్యాప్తంగా ఎండలు ఠారెత్తిస్తున్న వేళ ఉత్తరభారత ప్రజలకు సూర్యప్రతాపం నుంచి భారీ ఉపశమనం కల్పించేందుకు అనూహ్యంగా ఉత్తరభారతంపై భారీ వర్షాలు కురిపించేందుకు పాశ్చాత్య భంగం(వెస్టర్న్ డిస్టబెన్సెస్) సంసిద్ధమవుతోందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ మేరకు గురువారం పాశ్చాత్య భంగం తాలూకు గాలుల తాజా ఉపగ్రహ చిత్రాలను వాతావరణ శాఖ విడుదలచేసింది. వడగాల్పులు, ఉక్కపోతతో ఉత్తరభారత ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్న సమయంలో చలికాలంలో మంచు, వర్షాలకు కారణమయ్యే పాశ్చాత్య భంగం తాలూకు గాలులు హఠాత్తుగా భారత్ దిశగా వస్తుండటంతో ఎండాకాల వేడిమి జనాలకు ఊరట లభించనుంది. మే 21వ తేదీన ఇన్‌శాట్--3డీఎస్ ఉపగ్రహం ద్వారా తీసిన చిత్రాల్లో పాశ్చాత్య భంగం సంబంధిత గాలులతో మేఘాలు, తుపానుకు ముందు కన్పించే వాతావరణం అఫ్గానిస్తాన్, పాకిస్తాన్, వాయవ్య భారత గగనతలాలపై అలుముకున్నట్లు కన్పించింది. తెల్లని దట్టమైన మేఘాలు హిమాలయ పర్వతాల వైపు, ఉత్తరభారత మైదానాల దిశగా పయనం మొదలెట్టినట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. అరేబియా సముద్రం మీద సైతం తేమతో కూడిన మేఘాలు ఏర్పడ్డాయి. ఈశాన్య భారతం మీద, బంగాళాఖాతం మీద సైతం మేఘావృతమైన వాతావరణ పరిస్థితులు స్పష్టంగా కన్పిస్తున్నాయి. పాశ్చాత్య భంగం లేదా పశ్చిమ విక్షోభం అనేది భారత్‌ను చుట్టుముడితే మరింతగా తేమను మోసుకొచ్చి ఉత్తరభారతంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వాన, ఈదురుగాలులతోపాటు పిడుగులు పడే ప్రమాదముందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ఉత్తర పాకిస్తాన్, జమ్మూకశ్మీర్‌లపై ఆకాశం అతిగా మేఘావృతం కావడంతో ఇక్కడి వాతావరణం హఠాత్తుగా మారుతూ అస్థిర పరిస్థితులను తీసుకురావచ్చు. ఈశాన్యభారతం మీదా మేఘాలు అతిగా కన్పిస్తుండటంతో వర్షాకాలం ప్రారంభంకాకమునుపే మెరుపులతో కూడిన వర్షాలు పడే ఆస్కారముందని నిపుణులు అభిప్రాయపడ్డారు. పాశ్చాత్య భంగం ఇలాగే ఉధృతమై ముందుకు సాగితే ఉత్తరభారతంలో ముఖ్యంగా జమ్మూకశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్, పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతాల్లో వచ్చే కొద్దిరోజుల్లో వర్షాలు మొదలయ్యే వీలుంది. ధూళి తుపాన్లు, వడగండ్ల వానలు పడినా ఆశ్చర్యపోనక్కర్లేదని నిపుణులు వ్యాఖ్యానించారు. పాశ్చాత్య భంగం మోసుకొచ్చి తేమ కారణంగా పడే వర్షాలు యావత్ భారతదేశంలో ఎండ బాధలను పూర్తిగా తగ్గించకపోయినా ఉష్ణోగ్రతలు కాస్తంత తగ్గడానికి ఖచ్చితంగా దోహదపడతాయని నిపుణులు భరోసా ఇచ్చారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతం దక్షిణప్రాంతాల్లో పెరిగిన మేఘాల సంచారం నెమ్మదిగా వర్షాకాల వాతావరణాన్ని సృష్టిస్తోంది. పాశ్చాత్య భంగం వేగంగా భారత్‌ను చుట్టుముడితే కనీసం ఉత్తర భారత ప్రజలకైనా ఈ ఉక్కపోత రాత్రుల నుంచి ఉపశమనం కల్గుతుంది. వడదెబ్బల భయం తగ్గుతుంది. అయితే విచ్చలవిడిగా పెరుగుతున్న కాలుష్యం, శిలాజ ఇంధనాల అతి వినియోగం, క్లోరోఫ్లోరో కార్బన్‌లు భారీ స్థాయిలో వెలువడటం వంటివి భారత్‌లో వడగాల్పులు వచ్చే అవకాశాలు ప్రతిఏటా మరింత పెంచేస్తాయని నిపుణులు హెచ్చరించారు.

### ఏమిటీ పాశ్చాత్య భంగం?

మధ్యధరా సముద్ర ప్రాంతం, కాస్పియన్ సముద్రం, నల్ల సముద్రం ప్రాంతాల నుంచి మొదలై తూర్పు దిశగా పయనిస్తూ భారత్‌లోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో శీతాకాలంలో వర్షాలను కురిపించే అల్పపీడన వాయు ప్రసరణ వ్యవస్థను పాశ్చాత్యభంగం లేదా పశ్చిమ విక్షోభం అని పిలుస్తారు. పశ్చిమ విక్షోభ గాలులు తేమను మోసుకొస్తూ ఉత్తరభారతంలో మరీ ముఖ్యంగా హిమాలయాల్లో శీతాకాలంలో భారీగా మంచుకురవడానికి కారణమవుతాయి. అఫ్గానిస్తాన్, పాకిస్తాన్‌లోనూ వర్షాలకు ఈ పాశ్చాత్య భంగమే కారణం. భారత్‌లో గోధుమపంట దిగుబడినీ పశ్చిమ విక్షోభం నిర్ణయిస్తుంది. సరైన సమయంలో చుట్టుముట్టే పశ్చిమ విక్షోభంతో పంజాబ్, హరియాణా, యూపీ, రాజస్థాన్‌లో గోధుమ దిగుబడి పెరుగుతుంది. శీతాకాలంలో మేఘాలు, వర్షం, హిమపాతం తెచ్చే పాశ్చాత్యభంగం ఒకరకంగా ఉత్తరభారతానికి మరో వర్షాకాలం వంటిది.

## అమెరికా దెబ్బలన్నీ చూసేశాం.. ఇక ఆట మాదే!



ఒకప్పుడు ప్రపంచ దేశాలన్నీ అమెరికా వైపు చూసేవి.. ఇప్పుడు మాత్రం మెల్లగా తమవైపు తిరుగుతున్నాయని చైనా నమ్ముతోంది. అమెరికా వేసిన ఆర్థిక దెబ్బలు, సాంకేతిక ఆంక్షలు, ఒత్తిడులన్నింటినీ తట్టుకుని మరింత బలపడిపోయామని బీజింగ్ భావిస్తోంది. అంతేకాదు.. "ఇప్పటి నుంచి ఆటను నడిపేది మేమే" అనే సంకేతాలు కూడా పంపిస్తోంది. ట్రంప్ పర్యటన తర్వాత మారిన చైనా వైఖరి ఆ విషయాన్ని స్పష్టం చేస్తోంది. రాజకీయ విశ్లేషకుడు ఆర్నాడ్ బెర్ట్రాండ్ వెల్లడించిన వివరాలు.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. చైనా ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేసే ఒక పరిశోధనా సంస్థ తయారుచేసిన నివేదిక ఆధారంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "అమెరికా-చైనా సహజీవనం దిశగా ప్రపంచంలో జరుగుతున్న మహా మార్పు" అనే అంశంపై రూపొందిన ఈ నివేదికలో.. ప్రపంచ రాజకీయాల్లో జరుగుతున్న భారీ మార్పులను చైనా ఎలా చూస్తోందో వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. చైనా ఇప్పుడు అమెరికాను "అడ్డుకోలేని మహాశక్తి"గా చూడటం లేదట. గత కొన్నేళ్లుగా అమెరికా చేసిన ఆర్థిక ఒత్తిడులు, దిగుమతి సుంకాలు, సాంకేతిక ఆంక్షలు, ప్రపంచ దేశాలను చైనా నుంచి దూరం పెట్టే ప్రయత్నాలు.. ఇవన్నీ జరిగినా కూడా చైనా ఎదుగుదలేం ఆగలేదని బీజింగ్ బలంగా భావిస్తోంది. అందుకే "అమెరికా తన బలమైన దెబ్బ ఇప్పటికే కొట్టేసింది.. ఇక చైనాను పూర్తిగా ఆపడం సాధ్యం కాదు" అనే నమ్మకం అక్కడ బలపడిందని చెబుతున్నారు. ఈ ఆలోచనకు చైనా మాజీ కమ్యూనిస్టు నాయకుడు మావో జెడాంగ్ చెప్పిన "దీర్ఘకాల పోరాట సిద్ధాంతం"ను ఉదాహరణగా చూపిస్తున్నారు. ఈ సిద్ధాంతం ప్రకారం.. మొదట బలహీనంగా ఉన్న దేశం శక్తివంతమైన దేశం ఒత్తిడిని తట్టుకుంటుంది. తర్వాత మెల్లగా ఆర్థికంగా, సాంకేతికంగా, వ్యూహాత్మకంగా బలపడుతూ చివరకు ప్రత్యర్థిని మించిపోతుంది. ప్రస్తుతం చైనా అదే దశలో ఉందని ఆ నివేదిక చెబుతోంది.

### బలప్రయోగం కాదు, కానీ..

ప్రపంచ తయారీ రంగం, ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధస్సు, పర్యావరణ హిత ఇంధన సాంకేతికత, బ్యాటరీ తయారీ వంటి రంగాల్లో చైనా వేగంగా ఆధిపత్యం పెంచుకుంటోందని నివేదిక పేర్కొంది. అంటే కేవలం డబ్బు పరంగా మాత్రమే కాదు.. భవిష్యత్తు ప్రపంచాన్ని నడిపించే రంగాల్లో కూడా చైనా ముందుకు దూసుకెళ్తోందన్న మాట. ఇంకో కీలక అంశం ఏమిటంటే.. ప్రపంచ క్రమం కూడా మారుతోందని చైనా భావిస్తోంది. ఒకప్పుడు అమెరికా చుట్టూ తిరిగిన ప్రపంచం.. ఇప్పుడు అనేక శక్తి కేంద్రాలుగా విడిపోతుందని, అందులో తామే ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్నామని బీజింగ్ అంచనా వేస్తోంది. అయితే ఈ మార్పు యుద్ధాల ద్వారా కాదని.. ఆర్థిక బలం, పరిశ్రమల శక్తి, సాంకేతిక ఆధిపత్యం, ప్రపంచ వాణిజ్య సంబంధాల ద్వారా వస్తోందని నివేదిక చెబుతోంది. అంటే చైనా ప్రపంచాన్ని బలవంతంగా జయించాలని కాదు.. ప్రపంచ దేశాలు స్వయంగా చైనాపై ఆధారపడే పరిస్థితి వస్తోందని భావిస్తోందన్నమాట. ఇప్పటివరకు చైనా వ్యూహాత్మక పత్రాల్లో కనిపించిన "అమెరికా భయం" ఈసారి కనిపించలేదని బెర్ట్రాండ్ వ్యాఖ్యానించారు. గతంలో అమెరికాను పెద్ద ముప్పుగా చిత్రీకరించిన చైనా.. ఇప్పుడు మాత్రం దాన్ని మేనేజ్ చేయగలిగే అంశంగా మాత్రమే చూస్తోందట. అంటే అమెరికా ఇబ్బందులు కలిగించగలదు కానీ.. చైనా ఎదుగుదలను పూర్తిగా అడ్డుకోలేదనే నమ్మకం అక్కడ పెరిగిపోయిందన్నమాట.

### తగ్గేదే లే!

అయితే చైనా నేరుగా యుద్ధ దారిలో వెళ్లాలని అనుకోవడం లేదని కూడా ఈ నివేదిక చెబుతోంది. అమెరికాతో పరస్పర గౌరవం, సహజీవనం అవసరమని సూచించింది.

రెండు దేశాల మధ్య నేరుగా ఘర్షణలు జరగకుండా సంభాషణలు కొనసాగించాలని, కృత్రిమ మేధస్సు నియంత్రణ, వాతావరణ మార్పులు, మాదక ద్రవ్యాల నియంత్రణ వంటి అంశాల్లో కలిసి పనిచేయాలని సూచించింది. అదేసమయంలో తైవాన్ విషయంలో మాత్రం చైనా తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. తైవాన్ చివరకు చైనాతో కలవాల్సిందేనని, అమెరికా అక్కడ వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయని హెచ్చరించింది. ఈ క్రమంలోనే ట్రంప్ 'తైవాన్ సుదూర' వ్యాఖ్య చేసి ఉంటాడనే విశ్లేషణ నడుస్తోంది. మొత్తంగా ఈ నివేదిక ద్వారా.. ప్రపంచ భవిష్యత్తు నాయకత్వం తమదేనని చైనా ఇప్పుడు గట్టిగా నమ్ముతోందని విశ్లేషకులు అంటున్నారు. అమెరికా ప్రభావం మెల్లగా తగ్గిపోతుందని.. తమ ప్రభావం పెరుగుతుందని బీజింగ్ భావిస్తోంది. అయితే అది యుద్ధాలతో కాదు.. ఆర్థిక బలం, సాంకేతిక ఆధిపత్యం, ప్రపంచ దేశాలు చైనాపై ఆధారపడడం పెరుగుతున్న నేపథ్యాలతో సాధ్యమవుతుందని చైనా అంచనా వేస్తోంది.

# అగ్రజుల గుసగుసలు




రెండు సాధారణ దేశాల అధినేతలు కలిశారంటే వాణిజ్యం, వ్యాపారం, పరస్పర సహకారం, ఇచ్చిపుచ్చుకోవడాలు చర్చకొస్తాయి. ఒప్పందాలు కుదురుతాయి. కానీ రెండు అగ్రదేశాలు కలిశాయంటే పైకి కనబడే వాణిజ్య, వ్యాపారాదులతోపాటు గుట్టుచప్పుడు కాకుండా కుదిరే లాలూచీలుంటాయి. వారం రోజుల వ్యవధిలో మూడు అగ్ర రాజ్యాల మధ్య మంతనాలు సాగాయి. గతవారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చైనా పర్యటనకొస్తే, ఈ బుధవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంతు. స్వల్ప వ్యవధిలో ఇలా ఇద్దరు అగ్రరాజ్యాధినేతలు రావటంవల్ల సహజంగానే చైనా స్థాయి అమాంతం పెరిగిపోయింది. పుతిన్ వచ్చిన సందర్భం సాధారణమైనది కాదు. ఆయనే చెప్పినట్టు 54 సంవత్సరాల క్రితం ఇదేరోజున అప్పటి చైనా అధినేత మావో జెడాంగ్ 'ప్రపంచ దేశాలన్నీ ఏకమై అమెరికా సామ్రాజ్యవాదంపై పోరాడాల'ని పిలుపునిచ్చారు. అప్పటికీ ఇప్పటికీ ప్రపంచం మారింది. పెట్టుబడి ఎగుమతిలో, దేశాలపై ఆర్థికంగా పట్టుబిగించటంలో, ఇరుగుపొరుగును చీకాకుపెట్టడంలో, కనిపించేదంతా తనదేనని ప్రకటించుకోవటంలో చైనా సైతం సామ్రాజ్యవాద పోకడలకు పోతోంది. మధ్యన 'సోషల్ సామ్రాజ్యవాదం' ముద్ర వేయించుకున్న సోవియెట్ యూనియన్ చీలికలూ, పేలికలై కుప్పకూలింది. అందులోని ప్రధాన భాగం రష్యా కూడదీసుకునే ప్రయత్నం చేస్తూ, గత వారసత్వాన్ని కొనసాగించటానికి ఆపసోపాలు పడుతోంది. ఇక అమెరికా పోకడలు దశాబ్దాలుగా అదే బాణీలో కొనసాగుతున్నాయి. గతవారం ట్రంప్‌కు లభించిన స్వాగత సత్కారాలన్నీ పుతిన్‌కు కూడా దక్కాయి. రెడ్‌కార్పెట్ పరచడం, సైనిక వందనం, కేరింతలతో పిల్లలు అభివాదం చేయడం వంటివన్నీ కనబడ్డాయి. అయితే స్వీయ ప్రయోజనాల రక్షణలో తమకెవరూ సాటిరారని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నిరూపించారు. ఏవేవో ఒప్పందాలు కుదిరాయని ట్రంప్ చెప్పటమే తప్ప చైనా వైపునుంచి గతవారం ఎలాంటి ప్రకటనలూ రాలేదు. ఇప్పుడు పుతిన్‌కు కూడా దాదాపు అదే అనుభవం ఎదురైంది. ఇంధన సరఫరా కోసం 'పవర్ ఆఫ్ సైబీరియా 2' పేరిట రెండో పైప్‌లైన్ నిర్మాణానికి రష్యా సిద్ధపడినా, చైనా అందుకు సంబంధించి మరింత లోతుగా చర్చించాల్సి ఉందంటూ వాయిదా వేసింది. కాకపోతే తైవాన్ విషయంలో ట్రంప్‌కు 'రెడ్‌లైన్' హెచ్చరిక జారీ అయిన పద్ధతిలో పుతిన్‌కు ఎలాంటి భంగపాటు కలగలేదు. ఎవరికి వారు అవతలివారిని వేలెత్తి చూపడమే తప్ప, తమ తప్పులెరగరని ట్రంప్, పుతిన్‌ల పర్యటనలు నిరూపించాయి. హోర్ముజ్ జలసంధి ప్రతిష్టంభన, ఇరాన్ యుద్ధం విషయంలో గతవారం అమెరికా, చైనాలు 'ఏకాభిప్రాయం' ప్రకటిస్తే... ఇప్పుడు చైనా, రష్యాలు సైతం అలాంటి స్వరమే వినిపిస్తున్నాయి. 'ఏకపక్ష వ్యవహారశైలి, ఆధిపత్యవాద ధోరణులు' ఉండరాదని కోరాయి. ప్రపంచం ఆటవిక న్యాయంలోకి దిగజారే ప్రమాదం కనబడుతోందని ఆందోళన వ్యక్తంచేశాయి. తరచిచూస్తే ఈ మూడు దేశాలూ జంకూ గొంకూ లేకుండా ఆధిపత్య ధోరణులు ప్రదర్శిస్తున్నాయి. అయినా గంభీరస్వరాలతో హితవు పలికే సాహసం చేస్తున్నాయి. అమెరికా సైన్యం వెనెజులా అధ్యక్షుణ్ణి భార్యా సమేతంగా చీకటిచాటున అపహరించుకు పోయింది. ఇరాన్ అగ్రనేతను ఇజ్రాయెల్‌తో కలిసి హత్య చేసింది. క్యూబాను కబళించటానికి కత్తులు నూరుతోంది. రష్యా నాలు గేళ్లుగా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. దురాక్రమణకు దిగకపోయినా ఆసియా ఖండ దేశాల్లో చైనా కండబల ప్రదర్శన తక్కువేం కాదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పుతిన్‌కు చైనా అవసరమే ఎక్కువుంది. ఉక్రెయిన్‌ను తక్కువ అంచనా వేసి యుద్ధంలోకి దిగి, అది తీవ్రంగా దెబ్బతింది. పుతిన్ స్వీయభద్రతే ప్రమాదంలో పడింది. రష్యా కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించిన ఉక్రెయిన్... 'రష్యా తలపెట్టిన మే 9 విక్టరీ పెరేడ్ సజావుగా సాగటానికే' దీనికి అంగీకరించామంటూ ఎద్దేవా చేసింది. దానికితోడు 2008 తర్వాత తొలిసారి ట్యాంకులు, క్షిపణులు లేకుండా ఆ పెరేడ్ హడావుడిగా ముగిసింది. మొత్తానికి ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. ఆ రెండు దేశాల మాదిరిగా తనపై ఇంకా దురాక్రమణదారు ముద్రపడనందువల్లే ఈమాత్రం ప్రతిష్ఠయినా దక్కుతున్నదని చైనా గ్రహించి సవ్యంగా వ్యవహరిస్తే అదే పదివేలు!

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!

ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్మడు ఆటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.





## కేన్స్ 2026 వేదికపై తారల దుమారం..
# ఈసారి ముచ్చటగా ముగ్గురు!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 79వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు 2026 మే నెలలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది భారత్ తరపున రెడ్ కార్పెట్‌పై ఎవరు మెరవబోతున్నారనే ఉత్కంఠకు తెరదించుతూ.. యువ నటి తారా సుతారియా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తన కెరీర్‌లో మొదటిసారి కేన్స్ వేదికపై అడుగుపెడుతున్న తారా.. అక్కడ తన గ్లామర్‌తో దుమారం రేపడానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం తారా వ్యక్తిగత అవకాశంగా కాకుండా.. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ ప్రతిభను చాటిచెప్పే మరో అద్భుతమైన ఛాన్స్ గా మారుతోంది.

తారా సుతారియా అరంగేట్రానికి ప్రధాన బలాన్ని చేకూర్చింది తను నటించిన -టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్- చిత్రం. దర్శకురాలు గీతు మోహన్ దాస్ తెరకెక్కించిన ఈ సినిమా చుట్టూ ఉన్న అంతర్జాతీయ క్రేజ్.. తారాను గ్లోబల్ ఆడియన్స్‌కు మరింత చేరువ చేసింది. ఇప్పటికే గీతు మోహన్ దాస్ వంటి ప్రతిభావంతులైన దర్శకుల నుండి ప్రశంసలు అందుకున్న తారా.. కేన్స్ వేదిక ద్వారా తన నటనా సామర్థ్యాన్ని.. ఫ్యాషన్ సెన్స్‌ను ప్రపంచానికి పరిచయం చేయబోతోంది. ప్రస్తుతం తారా చేతిలో ఉన్న అంతర్జాతీయ ప్రాజెక్టుల దృష్ట్యా.. ఈ ప్రదర్శన తారా కెరీర్‌ను మలుపు తిప్పే -స్ట్రాటజిక్ మైలురాయి-గా మారనుంది. ఈ ఏడాది కేన్స్ వేదికపై తారా సుతారియా ఒంటరిగా కాకుండా.. మరో ఇద్దరు దిగ్గజ సుందరీమణులతో కలిసి సందడి చేయబోతుండటం విశేషం. దశాబ్దాలుగా కేన్స్ రెడ్ కార్పెట్‌కు చిరునామాగా మారిన ఐశ్వర్య రాయ్ బచ్చన్ .. గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా స్థిరపడిన అలియా భట్ కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశం ఉంది. తారా వంటి వర్ధమాన నటి.. ఐశ్వర్య - అలియా వంటి సీనియర్ తారలతో కలిసి ఒకే వేదికను షేర్ చేసుకోవడం భారతీయ సినిమా పవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో చాటి చెప్పడమే అవుతుంది. ముచ్చటగా ముగ్గురు భారతీయ భామలు అక్కడ చేసే హంగామా కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత దశాబ్దాన్ని పరిశీలిస్తే.. కేన్స్ వేదికపై భారతీయ నటీమణుల ఆరంగేట్రం నిరంతరం కొనసాగుతూనే ఉంది. 2018లో కంగనా రనౌత్, 2019లో ప్రియాంక చోప్రా, 2023లో సారా అలీ ఖాన్, మృణాల్ ఠాకూర్ .. 2025లో అలియా భట్, జాన్వీ కపూర్ వంటి వారు తమదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో 2026లో తారా సుతారియా రాక.. బాలీవుడ్ నుండి గ్లోబల్ మార్కెట్‌లోకి కొత్త తరం తారల్లో ఉత్సాహం నింపుతోంది. ఒకప్పుడు కేవలం కొద్దిమందికి మాత్రమే పరిమితమైన ఈ వేదిక.. ఇప్పుడు ప్రతిభావంతులైన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతుండటం శుభపరిణామం. ూశ్రీంశీ =ముఃస - ప్రచార చిత్రాల విషయంలో ఇచ్చిపడేసిన స్టార్ రైటర్! చివరగా.. కేన్స్ వంటి ఉత్సవాలు కేవలం సినిమా ప్రదర్శనలకు మాత్రమే పరిమితం కాకుండా.. ఒక భారీ ఫ్యాషన్ .. బిజినెస్ నెట్‌వర్కింగ్ వేదికలుగా రూపాంతరం చెందాయి. తారా సుతారియా లాంటి తారలు అంతర్జాతీయ వేదికలపై మెరిసినప్పుడు.. అది మన సినిమాల కమర్షియల్ వ్యాల్యూను పెంచడంతో పాటు అంతర్జాతీయ నిర్మాణ సంస్థలతో ఒప్పందాలకు దారితీస్తుంది. ఈ మే నెలలో కేన్స్ రెడ్ కార్పెట్‌పై తారా సుతారియా సృష్టించబోయే ఆ -గ్లామర్ మ్యాజిక్- భారతీయ చలనచిత్ర రంగానికి మరింత ప్రచారాన్ని తెస్తుందనడంలో సందేహం లేదు. ఎవరు ఈ మెరుపు తీగలు? అంటూ హాలీవుడ్ దర్శకనిర్మాతలు, హీరోలు వెతికే ఈ వేదికపై తారా కోసం కూడా ద్వారాలు తెరుచుకుంటాయేమో చూడాలి.. ఐశ్వర్యారాయ్ కి అప్పట్లో హాలీవుడ్ నుంచి ఎలాంటి అవకాశాలు వెల్లువెత్తాయో ఇప్పుడు తారా సుతారియాకూ కూడా అలానే అవకాశాలు వెల్లువెత్తే అవకాశం లేకపోలేదు.

# రాకా: బన్నీ ప్లానే వేరు..
# అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..







ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెష్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.

# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి





బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫోటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం మునుపటి కంటే రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. 'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా '×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్..
# మిరాయ్2 పై భారీ ప్లాన్!





టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×చీజూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఫీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను కేవలం కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి.ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియెన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన సక్సెస్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న విషయాన్ని ఈ సినిమా వ ం ో ె ా ి నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి.దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళ్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .